**కొందరు** మగవాళ్ళు ఉంటారు — భార్యల్ని సుఖపెట్టాలనీ, సంతోషపెట్టాలనీ వాళ్ళకు మనస్ఫూర్తిగా ఉంటుంది. కాని, ఏం చేస్తే సుఖపడతారో, ఎలా ప్రవర్తిస్తే సంతోషిస్తారో వాళ్ళకు బొత్తిగా తెలియదు. ప్రతిదీ అడిగి, చెప్పించుకొని చెయ్యటం వాళ్ళకు అలవాటు. భార్యలు అడిగినా, బతిమాలినా, ఏదీ చేసి పెట్టని భర్తలతో పోల్చుకుంటే వీళ్ళు కొంత మెరుగే. కాని, ప్రతిదానికీ భార్యే చెప్పాలంటే ఎలా కుదురుతుంది? చెప్పదగ్గవి ఉంటాయి. చెప్పకూడనివీ ఉంటాయి. ఎంత భార్యాభర్తలైతే మాత్రం ప్రతి చిన్న దానికీ నోరు తెరిచి భర్త నడగాలంటే భార్యకూ ఇబ్బందిగానే ఉంటుంది. అయినా అడగక తప్పదు. అడగక పోతే పనులు జరగవు. భర్తల్ని బట్టి భార్యలు, భార్యల్ని బట్టి భర్తలు సర్దుకుపోతూ ఉండాలి. లేకపోతే సంసారాలు సాగవు.

• • •

ఆఫీసుకు బయలుదేరిన భర్తతో—"ఈవేళ సాయంత్రం కాస్త త్వరగా వచ్చెయ్యండి!" అంది జానకి.

"విశేషం ఏమిటి?" అన్న ప్రశ్న అతని నోటి వెంట వస్తుందేమోనని కుతూహలంగా చూసింది జానకి. అత నలా అడిగితే ముచ్చటగా చెప్పాలని ఆశపడింది కాని, ఆమె ఆశ నిరాశే అయింది.

ఎప్పటిలాగే "అలాగే" అనేశాడు సీతాపతి.

జానకి నిరుత్సాహపడిపోలేదు గాని, 'ఇక ఈ మనిషిమారడు' — అనుకుంది మనసులో.

లోకంలోని భర్త లందరిదీ ఒక దారి అయితే, తన భర్త ఒక్కడిదీ ఒకదారి. ప్రతి చిన్న విషయానికీ ఆరాలు తీసి, యక్ష ప్రశ్నలు అడిగి, సిద్ధాంత రాద్ధాంతాలు చేస్తుంటారు భర్తలు. ఈయనేమో తనేది చెప్పినా 'అలాగే' అనేస్తాంటారు. ఎందుకు? ఏమిటి? వగైరా ప్రశ్నలు సర్వసాధారణంగా వినిపించవు. ఆ సంగతి తెలిసి ఉండీ, ఒకవేళ పొరపాటున వినపడుతుందేమోనని ప్రతిసారీ ఎదురు చూస్తుంది. తనే మాటిగా చెప్పకుండా అతనితో అడిగించుకొని చెప్పాలని ముచ్చట పడుతుంది. ఆ ముచ్చట తీరదు.

చీర కొనమంటే కొంటాడు. సినిమాకు తీసుకు వెళ్ళమంటే తీసుకు వెళతాడు. పుట్టింటికి పంపించమంటే అభ్యంతరం చెప్పడు. వెయ్యేల? తను కోరింది కాదనడు. ప్రతిదీ తను అభ్యర్థిస్తుంది. అత నది ఆజ్ఞగా నెరవేరుస్తాడు.

అభ్యర్థనను మన్నించటంలో కలిగిన తృప్తి ఆజ్ఞను శిరసావహించటంలో కనిపించదు.

జానకిని ఇబ్బంది పెడుతున్న సమస్య ఇదే.

సాయంత్రం త్వరగా రమ్మని తను చెప్పింది కనక అతను తప్పకుండా వస్తాడు. అందులో ఎలాంటి సందేహం లేదు. అయితే, కేవలం తన మాటను గౌరవించటమే కాకుండా, ఆ మాట వెనకగల కారణాన్ని కూడా అతను గుర్తించి ఉంటే ఆమె ఎక్కువగా సంతృప్తిపడి ఉండేది.

జానకిని ఇబ్బంది పెడుతున్న ముఖ్యమైన అంశం మరొకటి ఉంది సీతాపతి ప్రవర్తనలో.

అతను చెయ్యబోయే ప్రతి పనికీ భార్య అంగీకారం తీసుకోవటం ప్రధానం అనుకుంటాడు. ఉద్దేశం మంచిదే కావచ్చు. కాని, అది కొన్ని సందర్భాలలో నేరాణిస్తుంది. కొన్ని సందర్భాలలో రసాభాసకు దారి తీస్తుంది.


ఉదాహరణకు — ఒకరోజు సాయంకాలం ఇద్దరూ బజారులో నడుస్తున్నారు. దారిలో పువ్వుల దుకాణం కనిపించింది. బాగున్నాయి పువ్వులు.

"కొననా?" అడిగాడు భార్యను.

వద్దంటుందా భర్త పువ్వులు కొంటానంటే. పూల సౌందర్యానికి ముగ్ధురాలు అయింది.

"తీసుకోనా?" రెట్టించాడు— ముందుకు నడవకుండా, అంగీకారం కోసం ఎదురుచూస్తూ.

ఇలా అడుగుతాడేమిటా!— అని ఆశ్చర్యంగా చూసింది అతని వంక.




అపార్థం చేసుకొని, "వద్దా?" అనేశాడు.

బిత్తరపోయింది.

"నీకు నచ్చలేదా ఇవి?"

అదేనా అతనికి అర్థమైంది?

అస లీ గొడవంతా ఎందుకు? పువ్వులు కొని, పెట్టుకోమంటే తను కాదంటుందా? అంతమాత్రం అర్థం చేసుకోలేడా? లోకంలోని భర్తలందరూ భార్యల అంగీకారం తీసుకొనే పువ్వులు కొంటున్నారా?

ఇది మంచితనం అనుకోవాలా? చాదస్తం అనుకోవాలా?

"నీకు నచ్చకపోతే వద్దులే!" — ఇదీ వరస.

మతిపోయి చూసింది.

చివరికి పువ్వులు కొనకుండానే ముందుకు సాగిపోయారు.

మరొక సారి హోటల్‌కు వెళ్ళారు.

సర్వేశ్వరుడు దండకం చదివి వించున్నాడు.

"ఏం తీసుకుందాం?" అడిగాడు భార్యను.

"ఏదో ఒకటి తీసుకు రమ్మనండి."

"అట్టు చెప్పనా? పూరీ చెప్పనా?"

"ఏదో ఒకటి చెప్పండి."

"అయితే అట్టు చెపుతాను" అని ఏమంటావు? — అన్నట్టు చూశాడు భార్య వంక.

"అలాగే" అన్నట్టు ఊరుకుంది.

మవునాన్ని అంగీకారం గానో, అర్ధాంగీకారం గానో తీసుకొనే తత్త్వం కాదు కదా!

"అట్టు వద్దా?" రెట్టించాడు అనుమానంగా.

చిరాకుగా తల ఎత్తి చూసిం దామె.

చూపులూ సైగలూ పని చెయ్యవు. స్పష్టంగా నోటితో చెప్పవలసిందే. అంతవరకు వదలడు.

"చెప్పు మరి!" బతిమాలాడు.

"ఏదో ఒకటి చెప్పండి, బాబూ!" విసుగు.

కథ మళ్ళీ మొదటికి వచ్చింది.

వీళ్ళు తేల్చుకొని చెప్పబోయే సమయానికి సర్వేశ్వరుడు అక్కడ లేడు. విసుగెత్తి ఎప్పుడో వెళ్ళిపోయాడతను.

భర్తతో కలిసి సరదాగా హోటల్‌కు వెళ్ళి టిఫిన్ తీసుకున్నానన్న సంతృప్తి ఆ భార్యకు కలుగుతుందా? ఏమో? ఆమెకే తెలియాలి!

మనిషన్న తరవాత — ఆడ అయినా, మగ అయినా, పెద్ద అయినా, చిన్న అయినా — ఏవో కొన్ని లోపాలు ఉండక తప్పదు. భార్యాభర్తల మధ్య ఉండేది నూరేళ్ళ అనుబంధం కనక, సర్దుబాటు ధోరణి తప్పనిసరి.

• • • •

ఈవేళ పెళ్ళిరోజు — వివాహ వార్షికోత్సవం. పుట్టినరోజు లాగా పెళ్ళిరోజు కూడా — చేసుకుంటే ఉత్సవమే అవుతుంది.

ఉత్సవం అంటే అర్థం పండగనే కదా! వాళ్ళనూ, వీళ్ళనూ పిలిచి, వందలూ వేలూ ఖర్చు పెట్టి, ఆర్భాటం చేస్తేనే పండగ జరుపుకున్నట్టు అనుకోకూడదు. ఉన్నవాళ్ళు ఉన్నట్టు జరుపుకుంటారు. లేనివాళ్ళు లేనట్టు జరుపు

# శృంగార నాయికలు

## విరహోత్కంఠిత

-చంద్రం



కుంటారు. ప్రతి వ్యవహారం వెనక ఆర్థికసూత్రం ఒకటి ముడిపడి ఉంటుంది కదా!

పెళ్ళి అనేది రెండు జీవితాల కలయిక కనక, పెళ్ళిరోజు పండగ ఇద్దరు వ్యక్తులకు సంబంధించినది. మంచి అయినా, చెడు అయినా ఇద్దరూ సమంగా పంచుకోవడం న్యాయం.

ఇంతకూ పెళ్ళిరోజు పండగ అంటే ఏం చెయ్యాలి?

పెళ్ళికి ఉన్నట్టే పెళ్ళిరోజు పండగకు కూడా నిర్దిష్టమైన తంతు ఏమైనా ఉందా? ఏమో? ఆ వివరాలేమీ జానకికి తెలియవు. ఆమెకు తెలిసినదల్లా, ఆ రోజున... ఆలుమగ లిద్దరూ ఆనందంగా కాలక్షేపం చేయటం ఒక్కటే.

పోయిన ఏడాది తాము చేసింది అదేగా?

అన్నట్టు ఇది రెండవ పెళ్ళిరోజు పండగ—ద్వితీయ వార్షికోత్సవం అన్నమాట!

ఆ మతిమరుపు మహారాజుకు ఆలాంటి వేవీ

దేహపుష్టికీ ఆరోగ్యానికీ
పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

సంపూర్ణమైన ఆనందమునకు
22.CT. బంగారు కవరింగ్

శ్రీ శ్రీనివాస
ఆభరణములు
నమ్మకమైనవి.
మన్నిక గలవి.
శ్రీ శ్రీనివాస గోల్డు కవరింగ్ వర్క్సు [REGD]
మచిలీపట్నం-1 ఎ.పి.(ఇండియా)





పట్టవు. అన్నీ తనే చెప్పాలి.

నిజానికి ఈ రోజు అతనితో సెలవు పెట్టించి ఉండాలి జానకి. కాని, అతనికి సెలవు లేదు. అనారోగ్యం మూలంగా సిక్‌లీవ్ పెట్టవచ్చు కాని, శుభమా అంటూ పెళ్ళిరోజు జరుపుకొంటూ, అనారోగ్యం అని అబద్ధం ఆడించటం ఆమెకు నచ్చలేదు. సర్దుబాటు ధోరణి అలవాటు పడిన మనిషి కనక, సాయంత్రం ఒక గంట ముందు వస్తే చాలులే అనుకుంది — ఎక్కడికక్కడే సంతృప్తి.

విచిత్రం ఏమిటంటే సీతాపతికి ఈ వేళ తమ పెళ్ళిరోజు అన్న సంగతి తెలియదు. అంటే చెప్పి చేయించటం జానకికి అలవాటే. పైగా అది తన డ్యూటీగా ఆమె భావిస్తుంది కూడా. అయితే మరి ఈ వేళ ఎందుకు చెప్పలేదు? అంటే అది పూర్తిగా ఆమె తప్పు కాదు. అడిగి తెలుసుకోవటానికి అవకాశం కల్పించింది. అతగాడది ఉపయోగించుకోలేక పోయాడు. పోనీ, తరవాతనైనా ఆమె చెప్పవచ్చుగా? అంటే చెప్పవచ్చు. చెప్పకూడదని ఆమె ఉద్దేశం కాదు. చెప్పకపోయినా అతను వస్తాడన్న ధీమా. అంతే!

సాయంత్రం ఏం చెయ్యాలో నిర్ణయించుకుంది జానకి.

సుమారు నాలుగు గంటలకు అతను వస్తాడు. అయిదింటికి బయలుదేరి హోటల్‌లో భోజనం చేసి, అలంకార్‌లో పిక్చర్ చూసి, సెంటర్‌లో నాలుగు మూరల మల్లెపూల దండ కొనుక్కొని, వెన్నెలలో నడిచి వచ్చి, డాబా పైన పక్క పరుచుకుని తెల్లవార్లూ జాగరణ చెయ్యాలి! ఇదీ ఆమె కార్యక్రమం.

రాత్రికి వంట చెయ్యనక్కర్లేదు.

భర్త ఆఫీసుకు వెళ్ళింది మొదలు — రెండు సంవత్సరాల తన దాంపత్య జీవితంలోని మధుర ఘట్టాలను మననం చేసుకుంటూ, తన్మయురాలు కాసాగింది జానకి.

తన భర్త నిజంగా దేవుడే! కొద్ది పాటి ఆ చాదస్తం తప్ప, వేలెత్తి చూపడానికి మరొక లోప మేదీ లేదతనికి. ఎన్ని సంసారాలను చూడటం లేదు తను! కొత్తమోజు తీరేటంత వరకే మగవాడికి ఆడది మనిషిగా కనిపిస్తుంది. ఆ తరవాత పని మనిషి కన్నా హీనం—తిట్టటం, కొట్టటం, పెత్తనం చెలాయించటం — ఒకటేమిటి? భార్య ఊ అంటే తప్పు ఆ అంటే తప్పు. కదిలితే తప్పు. మెదిలితే తప్పు. మంచికీ చెడుకూ అధికారి ముందు చిన్న ఉద్యోగిలా కట్టుకొని తల ఆడించాలే తప్ప ఎదురు మాట్లాడకూడదు.

భర్త పట్ల చనువు ఉండాలి. అనురాగం ఉండాలి. గౌరవం ఉండాలి.

కాని, భయం ఉండకూడదు.

అదృష్టవశాత్తూ తన కా ఇబ్బంది లేకపోయింది.

మంచిమిత్రుల మైత్రిలా మధురంగా సాగిపోతూంది తమ దాంపత్య జీవితం.

గంట రెండు అయింది. మూడు అయింది.

గతానుభూతుల రసాస్వాదనలో మునిగి వర్తమానాన్ని విస్మరించింది జానకి ఇంతవరకు. ఆ స్థితి నుంచి ఆమె తేరుకొని, ఈ లోకంలో పడేటప్పటికి అలారం నాలుగు గంటలు చూపిస్తూంది.

గబుక్కున లేచి, బయటికి వచ్చి, వీధి చివరి కంటా దృష్టి సారించింది జానకి.

సీతాపతి జాడలేదు. ఇంకా రాకపోవటం ఏమిటా అని ఆశ్చర్య పోయింది.

ఒకవేళ పెర్మిషన్ దొరకలేదేమో?

జీతానికి జీవితాలు తాకట్టు పెట్టుకున్న తరవాత ఇలాంటి అసంతృప్తులూ, ఆశాభంగాలూ, ఎదురుకాక తప్పవు.

మీరెంతో కాలంగా ఎదురు చూస్తున్న ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రి
శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి నవలలు..

సీతాపతి (డిసెంబర్ 14వ ముద్రణ) రూ.12-50
ప్రేమసింహాసనం (జనవరి 16వ ముద్రణ) 15-00

మీ దగ్గరలో వున్న బుక్ షాపుల్లో అడగండి! లేదా -
ఒక పుస్తకం కావలసినా, రెండు పుస్తకాలు కావలసినా 1 రూపాయి
తగ్గించి M.O. చేయండి. ఆరూపాయికి V.P.లో పంపగలం
నవసాహితి బుక్ హౌస్. ఏలూరురోడ్. విజయవాడ - 520 001

నాలుగున్నర అయినా అతను రాలేదు.

ఈలోగా నాలుగైదుసార్లు బయటికి వచ్చి దారి చూసింది జానకి. ఆమె ఆత్రతే కాని, వీథిలోకి వచ్చిన పెద్ద మనిషి ఇంటికి రాకుండా పోతాడా?

అయిదు!

ఆఫీసు వదిలే వేళ అయిపోయింది. ఇంక ఎలాగూ రాక తప్పదు. మహా అయితే మరో పది నిమిషాలు — పోనీ, పావుగంట — ఆఫీసునుంచి నడిచి రావటానికి అంతకన్న ఎక్కువ పట్టదు. రిక్షా ఎక్కితే, ఇంకా ముందే రావచ్చు ఈలోగా తను తయారై ఉంటే, కొంత సమయం కలిసి వచ్చినట్టేగా?

అదీ అయింది.

తయారు కావటమే కాదు—తలుపులు వేసి, తాళం బిగించి, వీథి వాకిట్లోకి వచ్చి నిల బడింది — అటునించి అటే వెళ్ళిపోవచ్చునని.

అతను వస్తేగా!

అయిదున్నర!

అంతా అయోమయంగా ఉంది జానకి.

తను మాట చెప్పిన మాట మరిచిపోయాడా?

అలా జరగటానికి ఆస్కారం లేదు. ఇంతకు ముందెప్పుడూ జరగలేదు మరి.

ముఖ్యమైన పని ఏదన్నా తగిలిందేమో ఆఫీసులో? అప్పుడప్పుడు పోవర్ టైమ్ ఇచ్చి పని చేయించడం కద్దు. అలాంటి దేమన్నా జరిగిందేమో?

తప్పనిసరి అయినప్పుడు, ఒక మనిషి వచ్చి చెప్పి వెళితే తను కాదంటుందా? ఆ మాత్రం కష్టసుఖాలు అర్థం చేసుకోలేని అడవి మనిషా తను?

ఇంతకూ ఆయన ఆఫీసులోనే ఉన్నారో? లేక మరెక్కడికన్నా వెళ్ళారో?

ఎలా తెలుసుకోవడం?

పక్క ఇంటి పిన్నిగారి పన్నెండేళ్ళ రాంబాబుకు పావలా లంచం ఇచ్చి, అర్జెంటుగా ఆఫీసుకు వెళ్ళి బావగార్ని పిలుచుకు రమ్మంది.

ఆరు!

ఇప్పటికైనా మించిపోయింది లేదు. పిక్చరు అందుతుంది. భోజనం ఆ తరవాత చెయ్యొచ్చు.

ఆయన రావాలి కదా!

"గేటు మూసి ఉంది. లోపల ఎవ్వరూ లేరు." రాంబాబు రిపోర్టు తెచ్చాడు.


ఏమైనట్టు?

కాళ్ళు పీకుతున్నాయి. ఎంతసేపని నిలబడి ఉంటుంది?

తలుపు తెరిచి వీథి గదిలోనే కూలబడింది.

ఇప్పుడనిపిస్తోంది — అతను అడగక పోయినా, తనే విషయం ఫలానా అని ప్రొద్దుట చెప్పి ఉండవలసింది. విషయ ప్రాధాన్యాన్ని బట్టి మిగిలిన కార్యక్రమాలు వాయిదా వేసుకొని, సకాలంలో ఇంటికి వచ్చి ఉండేవాడు.

అయినా, అంత కొంప అంటుకుపోయే పని ఏమి వచ్చి పడిందో? కర్మ కాకపోతే, ఆ పని




లేబిల్ చింపేయండి
ఇంట్లోపెట్టిన ఊరగాయ
అనే అనుకుంటారు.

ఔను మరి ఎందుకనుకోరు ? ఇంట్లో పెట్టుకున్న ఊరగాయలకుండే సహజ సువాసన, రుచి జయ ఊరగాయలకే ఉన్నాయి. కారణం ఏమిటో తెలుసా? జయఊరగాయలు మాత్రమే సాంప్రదాయంగా ఇంట్లో పెట్టు కున్నట్టు చేతితోనే తయారు చేయబడ్డాయి. ఇందులో రెండు రకాల కారప్పొడి కలసి వుంది. ఒక పొడి రంగునిస్తే మరో పొడి ఘాటైన రుచి నిస్తుంది. అంతేగాక ఇతర దినుసులు కూడా సరియైన పాళ్ళలో నైపుణ్యము, అనురాగము మేళవించి కలిపేరు.

అందరికీ నచ్చే జయ - అందరూ మెచ్చే ధర 500 గ్రాముల మామిడికాయ పచ్చడి సీసా రు. 9-75* మాత్రమే. 1 కిలో పెద్ద సీసా రు. 14-75* అదొకు అసలు పేరు జయ. ఆవకాయ, నిమ్మకాయ, వెల్లుల్లి, పచ్చిమిరప, కొబ్బరి, కలగలుపు కూర గాయలు, మామిడి క్రొత్త రకాలకు పెట్టింది పేరు జయ!

jaya
PICKLES
జయ ఊరగాయలు



కలిపిలేస్తే ఎంత రసవత్తరంగా ఉంటుందో అంత రమ్యంగా ఉంటుంది జయ

* అమలులోవున్న ప్రకారము స్థానిక పన్నులు అదనము.

ASSOCIATED /384-6

తయారు చేసినవారు :

పంజాబ్ నైస్ ఫుడ్స్ అండ్ గుడ్స్ (ఇండియా)

1-10-72/6, బేగంపేట మెయిన్‌రోడు, హైదరాబాద్-500 016.

ఏదో నిన్న రాకూడదూ — లేక రేపు రాకూడదూ! ముహూర్తం పెట్టినట్టు ఈ వేళే రావాలా?

చేతి గడియారం స్పష్టంగా ఆరున్నర చూపిస్తూంది.

ఫస్టు షోకు వేళ మించి పోయినట్టే!

హుషారు ఎప్పుడో ఎగిరిపోయింది. నిరుత్సాహం, నీరసం నిలువెల్లా ఆవహించినాయి.

నిరీక్షణలో ఉండే ఆత్రత, అనంతరం కలిగే ఆనందం జానకికి తెలియనివి కావు. కాని, నిర్ణీత కార్యక్రమమంతా తారుమారై పోతున్నప్పుడు, ఇంకా ఆనందానికి అవకాశం ఎక్కడ ఉంటుంది? అసహనం కట్టలు తెంచుకో సాగింది.

భర్త మీద చెప్పరానంత కోపం వచ్చింది జానకికి.

మగవాడు స్వతహాగా మంచివాడైనప్పటికీ, భర్త రూపంలో ఉన్నప్పుడు భార్యని ఏడిపించడం అతని వర్గలక్షణమేమో? — అనిపించింది జానకికి.

కాకపోతే ఇలా ఎందుకు జరుగుతుంది?

తన మాట ప్రకారం పెందరాళే రాక పోయినా, కనీసం రోజూ వచ్చే వేళకైనా వచ్చి ఉండవచ్చుగా?

ఏడు గంటలు దాటినా ఇంకా ఎదురు చూస్తూనే ఉంది జానకి.

హోటల్‌లో భోజనం, ఫస్టు షో సినిమా లేకపోయినా, ఇంట్లో కూర్చుని సరదాగా ముచ్చటైనా చెప్పుకోవచ్చు గదా కాస్సేపు?

ఆ ముచ్చట మాత్రం ఎందుకు తీరుతుంది?

రేడియో పెడుతుంది — కట్టేస్తుంది. పుస్తకం తెరుస్తుంది — మూసేస్తుంది. కుర్చీలో కూర్చుంటుంది — లేస్తుంది. మంచం మీద అటూ ఇటూ పొర్లుతుంది. ఈ గది లోంచి ఆ గదిలోకి, ఆ గదిలోంచి ఈగదిలోకి పచార్లు చేస్తుంది. ఆలారంలో టైము చూస్తుంది. కిటికీ లోంచి బయటికి చూస్తుంది.



## అదేం రోగం

ఒక అందాల చిన్నారి సైకియాట్రిస్టు దగ్గరకు వెళ్ళింది. ఆయన—"మిమ్మల్ని బాధి స్తూంది ఒక మగాడు-అవునా" అని ప్రశ్నించాడు.

"అవును, డాక్టర్. నా భర్త—నన్నురోజూ ముద్దులిమ్మని విసిగిస్తున్నాడు."

సలహా ఇచ్చి ఆమెను పంపివేశాడు. మరునాడు మళ్ళీ వచ్చి—"గట్టిగా కౌగిలించుకుని, ఏదేదో చేస్తున్నాడు, డాక్టర్" అంది.

మరో ఉచిత సలహా ఇచ్చి పంపేడు డాక్టర్.

మరునాడుమళ్ళీ వచ్చింది అమ్మడు,రొప్పుతూ.

"ఏం! రాత్రి మళ్ళీ ఏం చేశాడు?" అడిగాడు.

"తనేం చేయలేదు, డాక్టర్. విడాకుల కాగితం మీద నన్నే సంతకం చేయమన్నాడు" అంది భయంగా.

ఇంకా ... ఇంకా .... ఇంకా .... ఎదురు చూస్తూనే ఉంది జానకి.

గడియారంలో ముళ్ళు తిరుగుతూనే ఉన్నాయి.

ఫస్టు షో వదిలే వేళ అయింది.

సెకండ్ షో కూడా మొదలయ్యే ఉంటుంది.

బయట చూస్తే పిండి ఆరబోసినట్టు వెన్నెల వెలుగు. లోపల జానకి గుండెలో చీకటి గుబులు.

బయట చప్పుడు వినిపించి, కిటికీలోంచి తొంగి చూసింది జానకి.

ఇంటి ముందు రిక్షా దిగాడు సీతాపతి.

తట్టకుండానే తలుపు తీసింది జానకి.

"ఇంకా నువ్వు నిద్ర పోలేదా?!" ఆశ్చర్యంగా అడిగాడు సీతాపతి.

మౌనంగా దారి తొలగి, తలుపు వేసింది జానకి.

అడగకుండానే ఆలస్యానికి కారణం చెప్పుకొచ్చాడు సీతాపతి — "కామేశం అని నా చిన్ననాటి స్నేహితుడు ఒకడు ఉండేవాడని నీకు చెపుతుండే వాణ్ణి. చూడు — వాడీ వేళ ఏదో పనిమీద ఈ ఊరు వచ్చాడు. నేనిక్కడే ఉన్నానని తెలిసి, వెదుక్కుంటూ ఆఫీసుకి వచ్చాడు. ఇంటికి తీసుకు వద్దామనుకున్నాను కాని, అర్జెంటుగా వెళ్ళి పోవాలనీ ఈ బండి దాటి పోతే మళ్ళీ తెల్లవారే దాకా బండి లేదనీ కంగారు పడిపోయాడు. తీరా స్టేషన్‌కు వెళ్ళి కూర్చుంటే నాలుగు గంటలు లేటుగా వచ్చింది బండి!" అని.

"భోజనం చేస్తారా ఇప్పుడు?"

చేస్తానంటే స్టౌ వెలిగించి వంట చెయ్యాలనే అడిగింది జానకి. కాని, "వాడు ఇంటికా రాలేదు కనీసం భోజనం అన్నా పెట్టించకపోతే బాగుండదని హోటల్‌కు తీసుకువెళ్ళా. వాడితోపాటు నేనూ భోజనం చేసేశా" అన్నాడు సీతాపతి.

కిళ్ళీలు కూడా నమిలి నట్టున్నారు — నోరు ఎర్రగా పండింది.

"అన్నట్టు — ఈ గొడవలో పడి మరిచే పోయాను — సాయంత్రం త్వరగా రమ్మని చెప్పి నట్టున్నావు కదూ, ప్రొద్దుట వెళ్ళేటప్పుడు? ఏమిటి విశేషం?"

ఈ ప్రశ్న ప్రొద్దుటే అడిగి ఉంటే ఎంత బాగుండేది!

ఇప్పుడు సమాధానం చెప్పినా ప్రయోజనంలేదు కనక "ఏమీ లేదులే. పడుకొని నిద్రపోండి!" అనేసింది జానకి.

మంచం మీద వాలిన సీతాపతికి క్షణాల్లో నిద్రపట్టేసింది.

జానకికి ఆ రాత్రి అంతా కంటిమీద కునుకు పట్టలేదు.

పెళ్ళిరోజు అనుకున్న విధంగా గడపలేక పోయానన్న బాధ ఒక పక్కా, కడుపులో ఆకలి మంట మరొక పక్కా ఆమెను నిద్రకు దూరం చేసినాయి.

(పతి చెప్పిన వేళకు రాక ఆలస్యం చేయగా మిక్కిలి తహతహ లాడు నాయిక — విరహోత్కంఠిత.)




(వచ్చే వారం శృంగార నాయిక 'విప్రలబ్ధ')